# నాలుగిళ్ల లోగిలి

- నరశింగు రమాదేవి

అది రాజమండ్రి దానవాయిపేట లోని ఒక పాతకాలపు లోగిలి. మధ్యతరగతి కుటుంబీకులు నాలుగు వాటాల్లో కాపురముంటున్నారు. వీళ్ళకి భేషజం జాస్తి. ఉన్న దాంట్లో సర్దుకొనేవారు కొందరైతే, ఎవరింట్లో ఏది చూచినా, అవన్నీ ఎలాగైనా కొనుక్కోవాలని వంతులు వేసుకొనేవాళ్ళు మరికొందరు. ఏమైతేనేం.. భిన్న భిన్న మనస్తత్వాలనూ, పులిని చూచి నక్క వాత పెట్టుకున్నట్లు ఎండమావుల వెనుక పరుగెత్తేవాళ్ళనూ ఆ లోగిలిలో చూడొచ్చు. వాళ్ళ జీవితాల్లోకి తొంగి చూడాలని నాలాంటివాళ్ళకు కుతూహలం. ఒకసారి ఆ లోగిలిలోకి వెళ్ళొద్దామా...



మేడమీద వాటా, అంటే రెండు గధులేసుమండి! ఇల్లుగలావిడ సుబ్బమ్మ ఒక్కతే వుంటుంది. ఆమెకు దాదాపు అరవై ఐదేళ్ళుంటాయి. పిల్లా పీచూ లేరు. ఈమె సాధింపులు భరించలేక భర్త ఒకరాత్రి ఇల్లు వదిలి వెళ్ళిపోయాడు. పదేళ్ళయినా తిరిగిరాలేదు. సన్యాసుల్లో కలిసిపోయాడని వినికిడి. అద్దెకున్న వాళ్ళుకూడా తన చెప్పుచేతల్లోనే ఉండాలనుకొనే మనస్తత్వమావిడది. 'తన ఇల్లులాంటి మంచి ఇల్లు, కలిసొచ్చే ఇల్లు, ఆ చుట్టుప్రక్కల దొరకద'ని చెప్తుంటుంది. అవకాశం దొరికినప్పుడల్లా అద్దెకున్నవాళ్ళ మీద పెత్తనం చెలాయించాలని చూస్తుంది. అంతేకాకుండా ఒకరిమీద ఒకరికి లేనిపోనివి చాడీలు చెప్పి, ఒకరిమీదకొకరిని వుసిగొల్పి తన పబ్బం గడుపుకోవాలని చూస్తుంది. ఒకే కుటుంబంలో వుండే వాళ్ళ మధ్య కూడా తగువులుపెట్టి తమాషాలు చూసే దుర్బుద్ధి కూడా వుంది. అందరికీ ఉచిత సలహాలిస్తూ వుంటుంది.

ఇకపోతే ముందర వాటాలో శేషగిరి-పద్మావతి, మేమిద్దరం మాకిద్దరనే ముచ్చటైన కుటుంబం. శేషగిరి స్కూలులో టీచరుగా పనిచేస్తున్నాడు. నిబద్ధతగల మంచిటీచరుగా పేరు తెచ్చుకున్నాడు. పద్మావతి అతనికి తగిన భార్య అనిపించుకొని, తల్లో నాలుకలా వుంటుంది. ఇక పిల్లలైతే సిసింద్రీలే. చూడచక్కని కాపురం. ఆ లోగిలిలో ఎవరికేఅవసరం వచ్చినా ఈ జంట ఆదుకొంటుంటారు.

ఇక రెండవ వాటాలో కొత్తగా పెళ్ళయిన దంపతులు శేఖరం శశిరేఖల జంట. 'మేడ్ ఫర్ ఈచ్ అదర్'లా వుంటారు. వాళ్ళపనేమో, వాళ్ళ షికార్లేమో, సరదాలేమోగానీ, ఇతరుల విషయాల్లో కల్పించుకోరు.

మూడవ పెద్దవాటాలో ఆదిదంపతుల్లాగా రామబ్రహ్మంగారూ, సీతాలక్ష్మమ్మ తన ఇద్దరు కొడుకులూ, కోడళ్ళూ, మనవళ్ళతో కలసివున్న



## బాధ

"మీ పక్కింటావిడ్ని చూస్తుంటే నీకు ఈర్ష్యగా ఉంటుందా? ఎందుకని?" అడిగింది సమీర

"ఆవిడ అంధురాలు. టీవీలో వచ్చే దిక్కుమాలిన సీరియల్స్ అన్నీ చూడాల్సిన బాధ ఆవిడకు లేదు" చెప్పింది పద్మ.

## వ్యాధి నిర్ణయం

"డాక్టర్‌గారూ! టెస్టులన్నీ పూర్తయ్యాయి గదా. నా వ్యాధేమిటో తేలిందా?" అడిగాడు పేషెంటు.

"కొంచెంసేపాగు. మా వంటోడొచ్చి ఈ రెండు పేర్లల్లో ఒకదాన్ని పట్టుకోగానే చెప్తా" అన్నాడు డాక్టర్.

## అలాగే...

"మనం ఒకర్నొకరం ఇంత గాఢంగా ప్రేమించుకుంటున్నాం కదా. ఒకవేళ ఏవైనా అనుకోని అవాంతరాలు ఎదురై మనం విడిపోవాల్సి వచ్చిందనుకో... అప్పుడేం చేస్తావ్?" అడిగాడు రాజా.

"ఏం చేస్తాను? గోపీ, నేనూ విడిపోయాక నిన్ను చూస్కోలా? అలాగే ఇప్పుడూను" సింపుల్‌గా చెప్పింది ప్రేమలత.

— భానుకిరణ్
(సికింద్రాబాద్)

ఉమ్మడి కుటుంబం. అందరూ ఉద్యోగాలకెళ్ళే వాళ్ళే. ఓపికగా కుటుంబాన్ని ఒకేమాట మీద, ఒక తాటిమీద నడుపుకొంటూ, కోడళ్ళనూ కూతుళ్ళ లాగా చూసుకొంటూ వస్తున్నారు సీతమ్మగారు. కోడళ్ళు కూడా అత్తలో అమ్మను చూసుకొంటూ, ఆఫీసులకెళ్ళేవరకూ ఆమెకు సాయం చేస్తూ, సరదాగా, సంతోషంగా ఇంటిని నవ్వుల పందిరిగా ఉంచడంలో పాలుపంచుకొనేవాళ్ళు.

ఆ ఉమ్మడి కుటుంబం, ఏ పొరపొచ్చాలూ లేకుండా హాయిగా వుండే, 'ఒక్కసారయినా తగవులాడుకోరే, తమాషా చూద్దామంటే' అని సుబ్బమ్మగారు మనసులోనే మధనపడేవారు రోజుకోసారైనా.

ఇక నాల్గవవాటాలో: సుందరీ-సుబ్బారావు, అత్తమామలూ, ఇద్దరూ పిల్లలతో వుంటారు. సుందరికెప్పుడూ వూళ్ళోవాళ్ళతోటీ, పక్కవాళ్ళతోటీ, తననూ తన కాపురాన్ని పోల్చుకోవడమేపని. రోజుకొక్కసారైనా భర్తనూ, అత్తమామలనూ దెప్పందే వుండలేదు. పిల్లలు కాలేజీ చదువులకొచ్చినా ఆమెలో పెద్దరికం రాలేదు. అంతకుముందు పద్మావతిలో, రామబ్రహ్మంగారి కోడళ్ళతో వంతులు పెట్టుకొంటూ, వాళ్ళకంటే ఒక ఆకు ఎక్కువగా వుండాలని గొప్పలకుపోయి ఖర్చుపెట్టేది. భర్త సుబ్బారావు ఏమైనా అంటే 'చస్తా'నని బెదిరించేది. ఇంకా మాట్లాడితే 'కట్నంకోసం హింసిస్తున్నావనీ, అందరికీ చెప్తాననీ, పోలీసులకు రిపోర్టు చేస్తాననీ' బెదిరించేది. పాపం ఆ మానవుడు కిమ్మనక వుండిపోయేవాడు. ఇల్లుగలావిడకు సుందరంటే చాలా ఇష్టం. పక్కనుండి రాళ్ళేస్తూ సుందరిని ఎగదోస్తూ ఆనందించేది కలహాభోజనలా.

ఇప్పుడు సుందరి కళ్ళు శశిరేఖ ఇంటిమీద పడ్డాయి. వాళ్ళింట్లో వుండే కలరు టీవీ, ఫ్రిజ్, వాషింగ్ మిషన్ తమకు లేవని మొగుణ్ణి సాధించేది. రాజుని చూచిన కళ్ళతో మొగుడ్ని చూస్తే మొట్ట బుద్ధయిన సామెతలా, తన బ్లాక్ అండ్ వైట్ టీవీ కంటికానడం లేదు.

"నా బ్రతుకింతే.. నన్ను మీకిచ్చి కట్టబెట్టి మానాన్న నా జీవితం నాశనం చేసాడు." అని ఎప్పుడూ దెప్పుతూ వుండేది.




పిల్లల చదువులకూ, సిటీలో కాపురానికీ, అమ్మానాన్నల మందులకీ సుబ్బారావు జీతం బొటాబొటిగా సరిపోతుంది. ఇంక సుందరి గొంతెమ్మ కోరికలు తీర్చడానికి డబ్బెక్కడ్నించి వస్తుంది? ఇలాకాదని సుందరి తను కూడా ఏదైనా చేసి డబ్బు సంపాదించాలని నిర్ణయించుకుంది. అదికూడా పెట్టుబడి లేకుండా, ఎక్కువ కష్టపడకుండా.. సంపాదించడమెలాగా.. అని ఆలోచించి ఆలోచించి చీటీపాట పెడదామని నిర్ణయించుకొంది. ఇంట్లోని నాలుగు వాటాలతోబాటు, పాలవాళ్ళూ, పనివాళ్ళూ ఇంకా కొద్దిమందిని కలుపుకొని చీటీలపాట మొదలెట్టింది. పదిహేను మంది మెంబర్లుగా కూడా చేరారు. మొదట్లో అంతా డబ్బు సరిగ్గానే కట్టారు. చేతిలో కమీషన్ డబ్బులు గలగలలాడాయి. ఆ ఊపులో ఇన్‌స్టాల్‌మెంట్లలో ఈ కలర్ టీవీ, వాషింగ్ మిషను భర్తను వేధించి కొనిపించింది. ఏడెనిమిది నెలలు గడిచేసరికి కొందరు డబ్బులు కట్టడం మానేశారు. పాట పాడి డబ్బుతీసుకొన్నారు. కాని కట్టడం దగ్గర కొచ్చేసరికి ప్రతినెలా సరిగ్గా కట్టడం మానేశారు. అలా మానేసరికి, చీటీ పాడుకొనేవాళ్ళు డబ్బుకోసం ఇంటిమీదకొచ్చారు. చివరికి విధిలేక తన నగలమ్మి వాళ్ళ బాకీలు తీర్చింది. అంతటితో చీటీల ప్రహసనం ముగిసింది. నగలమ్మడానికి కూడా కారణం తన భర్త అసమర్థతేనని సుబ్బారావును ఇంకా సాధించడం మొదలెట్టింది. అత్తమామల మీద కూడా సాధింపులూ, బెదిరింపులూ ఎక్కువయ్యాయి.

★ ★ ★

ఇదిలావుండగా శేఖరం వాళ్ళింటికి వాళ్ళ పిన్ని వెంకాయమ్మ వచ్చింది. ఆమెకూ పిల్లాజెల్లా ఎవరూలేరు. చిన్నప్పుడే శేఖరం వాళ్ళ బాబాయి పోవడంతో, ఆమె అక్కడా అక్కడా వుంటూ కాలక్షేపం చేస్తోంది. ఆవిడ ఎక్కడుంటే అగ్గిపుల్ల అంటించకుండా వుండదు. ఎవరు పచ్చగా వున్నా చూసి ఓర్వలేదు. చుట్టాలందరికీ ఈవిడ సంగతి తెలుసు. కాని శశిరేఖకు మాత్రం తెలియదు. చిన్నప్పుడే అమ్మను పోగొట్టుకొన్న శశిరేఖ మాత్రం ఈమెను చూడగానే సంతోషించింది పాపం. శేఖరానికి ఆమె సంగతి తెలిసినా, ఆమె మమ్మల్నేం చేస్తుందిలే అని పట్టించుకోలేదు.

శశిరేఖ తనను గౌరవించడం చూసిన వెంకాయమ్మ విజృంభించింది. అగ్నికి ఆజ్యం తోడైనట్లు వెంకాయమ్మ, సుబ్బమ్మ ఇద్దరూ కలిశారు. ఇంతవరకూ శశీవాళ్ళ కాపురం చూసి కళ్ళు మండిన సుబ్బమ్మ కళ్ళు వెంకాయమ్మ రాకతో చల్లబడ్డాయి.

ఆఫీసులో మార్చి నెలాఖరున పని ఎక్కువగా వుండడంతో శేఖరం ఆఫీసు నుంచి ఆలస్యంగా రాసాగాడు. అప్పుడప్పుడూ ఆఫీసరుతో కాంపులకెళ్ళే వాడు. శశిరేఖది స్వతహాగా అర్థం చేసుకొనే

మనస్తత్వం. కానీ, వెంకాయమ్మ, సుబ్బమ్మ చెవిని ల్లుకట్టుకొని ఆమె మనసు పాడుచేశారు. శేఖరం తనని నిర్లక్ష్యం చేస్తున్నాడనీ, స్నేహితులతో కలసి సినిమాలకూ, షికార్లకూ తిరుగుతున్నాడనీ, పెళ్ళయిన అర్నెల్లకే పెళ్ళాం పాతబడిపోయిందనీ... ఇలా రకరకాలుగా నూరిపోసేవారు. అమాయకురాలైన, లోకం పోకడ ఎరుగని, శశి వాళ్ళ మాటలు నమ్మి శేఖరాన్ని సాధించసాగింది. ఆఫీసులో పని వత్తిడీ, ఇంట్లో సాధింపుల మధ్య శేఖరం ఇంటికంటే గుడి పదిలమని క్లబ్బులకెళ్ళసాగాడు. అప్పుడప్పుడు తాగి కూడా ఇంటికొచ్చేవాడు. పెద్దరికం పైనేసుకొని వెంకాయమ్మ శేఖరాన్ని మందలించినా, మనసులో మాత్రం సంతోషించేది. 'తనకు దక్కని సుఖం శశికెందుకు దక్కాల' అని, ఓదార్చే నెపంతో ఇంకో రెండుపుల్లలు వేసేది. అమాయకురాలయిన శశి, ఇల్లు నరకం చేసుకొని, ఆమే తన శ్రేయాభిలాషి అని, నమ్మి ఏడ్చేది.

ఇదంతా శేషగిరి, పద్మ గమనించారు. ఎలాగైనా వీరి కాపురం సరిదిద్దాలని కంకణం కట్టుకొన్నారు. రామబ్రహ్మం, సీతమ్మలతో కలసి సంప్రదించి, తిరిగి వాళ్ళ జీవితంలో వసంతం తేవాలని నిశ్చయించుకొన్నారు.

ఒకరోజు సీతమ్మగారు శశిరేఖ వాళ్ళింటికి వచ్చి వెంకాయమ్మతో "వదినగారూ! ఈరోజు మా మనవడి పుట్టినరోజు. మీరు మైసూరుపాకు బాగాచేస్తారనీ మా శశిరేఖ చెప్పింది. కొంచెం మాయింట్లో చేస్తారా? నేను చేస్తే సరిగ్గా కుదరడంలేదు'' అని అడిగింది.

"దాందేముందీ.. భాగ్యమా బంగారమా! ఏమైనా కొండల్ని పిండిచెయ్యమన్నారా నన్ను? మైసూరుపాకేగదా! తప్పకుండా చేసిపెడ్తాను. ఎప్పుడు చేద్దామంటారు?'' అంది వెంకాయమ్మ.

"ఎప్పుడో ఎందుకూ.. ఇప్పుడే చేద్దాం.. వీలవుతుందామీకు? వస్తారా..'' అనడిగింది సీతమ్మ.

'పదండి' అంటూ లేచింది వెంకాయమ్మ.

శశిరేఖ వాటాలోంచి వెంకాయమ్మ లేచి సీతమ్మగారింట్లోకి వెళ్ళడం గమనించిన పద్మావతి శశి వాళ్ళింటికి వచ్చింది.

"ఏం శశీ! చాలా డల్‌గా వున్నావేం.. ఉత్సాహానికి మారుపేరుగా వుండే దానివి. ఇలా ముఖమంతా వాడిపోయివుంది. ఏమైంది నీకు..?'' అనడిగింది పద్మ. "ఏం లేదక్కా'' అనింది శశి ఏం చెప్పాలో తోచక.


ఏదో పోగొట్టుకొన్నట్లున్న శశిరేఖను చూసేసరికి పద్మకి జాలేసింది. ఇదే తమ ప్లాను అమలు చేయటానికి సరియైన సమయమని శశితో "పద శశీ.. ఈరోజు సీతా ఆంటీ వాళ్ళ మనవడి బర్త్‌డే కదా! నరేష్ పుట్టినరోజుకి ఆంటీ ఏవో ప్రిపరేషన్స్ చేస్తోంది. మనం కూడా సాయం చేద్దాం.. పద!'' అంటూ శశిని బయలుదేరదీసింది ఆ వాటావైపు.

అప్పటికే అక్కడ సీతమ్మగారు లోకాభిరామాయణం మాట్లాడుతూ సుబ్బమ్మతో "మీ శశి రకరకాల కొత్త కొత్త వంటలు బాగా చేస్తుంది కదండీ! వద్దికైన పిల్ల. ఇల్లు చక్కగా, పొందికగా సర్దుకొంటుంది. ఈకాలం పిల్లలకుండే షోకులూ ఏమీ తెలియవు. పెద్దవాళ్ళను చక్కగా గౌరవిస్తుంది. చాలా మంచిపిల్ల కదా!'' అని చెప్పుండగానే, తన ఎదురుగా ఇంకొకరిని, అందులో శశిని పొగడడం సహించలేని వెంకాయమ్మ పురాణం విప్పింది.

'అయ్యోరామా.. వదినగారూ! ఆ వంటలేం బాగుంటాయండీ.. ఒక రుచీ లేదు, పచీ లేదు. శుచి, శుభ్రత లేదు ఆ అమ్మాయికి. మహా దుబారా మనిషి. మీకేం తెలుసు. పై పై మెరుగులు చూసి మురిసిపోతున్నారు. పైన పటారమేనంతా.. పాపం..! మా శేఖరం రాత్రింబవళ్ళనక ఆఫీసులో కష్టపడి, దాని చేతులో తెచ్చి వేలు పోస్తుంటే, తగుదునమ్మా అని వచ్చిన కొత్తచీరల్లా కొని కులుకుతోంది కులుకులాడి.'' అంటూ ఒక్కగుక్కలో తన అక్కసంతా ఒక్కసారిగా బయటపెట్టింది. ఇంకా ఏదో చెప్పబోతూ గుమ్మంలోవున్న శశిని చూసి ఆపేసి "రామ్మా! అక్కడే ఆగిపోయావేం..? నీ పొందిక, నీ అణకువ గురించే సీతమ్మగారితో చెప్పున్నాను'' అంది. పాపం వెంకాయమ్మకు తెలియలేదు. వినవలసిందంతా శశి వినేసిందని. ఇంక శశి అక్కడ ఆగలేదు. ఒక్క ఉదుటున ఇంటికొచ్చేసింది.

వెనకే వెళ్ళిన పద్మ "చూచావా... శశీ! మనుషుల నైజం. ఇన్నిరోజులు నిన్ను పొగిడి, తన పబ్బం గడుపుకొనీ, నీకూ శేఖరానికి కానీకుండా, మీ ఇద్దరి మధ్య తంపులు పెడుతున్న ఆవిడ అసలు స్వరూపం. ఇదంతా మేమూ సీతమ్మగారు ప్లాన్ చేసి, ఆవిడ అసలు స్వరూపం నీకర్థమయ్యేటట్లు చేశాం. ఇప్పటికైనా శేఖరాన్ని అర్థం చేసుకో. అతను ఒకరోజు ఆవిడ సంగతీ, నీ అమాయకత్వం అంతా మా దగ్గర చెప్పి వాపోయాడు. ఇంకెట్లయినా ఆవిడకుద్వాసన చెప్పి వదిలించుకో. నీ జీవితంలో తిరిగి వసంతం తెచ్చుకో'' అంది.


శశి కళ్ళకు కట్టిన గంతలు తొలగిపోయాయి. రాత్రి భర్త రాగానే జరిగిందంతా చెప్పి, బాధ పెట్టినందుకు క్షమాపణలడిగింది. శేఖరం హాయిగా శ్వాశ పీల్చాడు. మరునాడు ఉదయాన్నే




# లైఫ్ స్టైల్

కువైట్ పేరు చెబితే మనకు అరబ్ షేక్‌లు గుర్తుకొస్తారు. కార్లలో, ఏసి రూములతో తిరిగే ఛాన్స్ వారికి ఇప్పుడిప్పుడే దక్కింది. అంతకుముందు కువైట్‌లో ఎడారి మాత్రమే కనబడేది. ఒంటెలను కాచుకుంటూ కువైట్ ప్రజలు గడిపేవారు. అయితే చమురు నిల్వలున్నాయని తెలిసేక వారి లైఫ్ స్టైలే మారిపోయింది. కారు చౌకగా పని చేయడానికి బంగ్లాదేశ్ కూలీలు ఎలానూ ఉన్నారు. ఇప్పుడంతా హాయిగా బ్రతికేస్తున్నా సంవత్సరానికి ఓ నాలుగు రోజులు మాత్రం తమ తాతల కాలం నాటి అనుభవాలను దృష్టిలో వుంచుకుని అలాగే కష్టపడడం గమనించవచ్చు. ఇలా తమ పెద్దలను మర్చిపోకుండా అప్పుడప్పుడు కష్టపడడం మంచికే అంటున్నారీ షేక్‌లు. అదీ నిజమే! అన్నీ సుఖాలే అయితే కష్టాలు తెలిసేదెలా?

– శశి





ఇద్దరూ కలసి వెంకాయమ్మను బస్సెక్కించి మరీ వచ్చారు. సరిగ్గా ఆ తరువాతరోజే వాళ్ళ పెళ్ళి రోజు.

పెళ్ళిరోజు సందర్భంగా శేఖరం శశిరేఖకు ముత్యాల నెక్లెస్ తెచ్చాడు. చాలా బాగుందని అందరూ మెచ్చుకొన్నారు. కానీ, సుందరి కళ్ళల్లో మాత్రం కారం చల్లినట్లుంది ఆ నెక్లెస్ చూసేసరికి. తనకైతే ఆ నెక్లెస్ ఎంత బాగుంటుందోననిపించింది. ఎలాగైన భర్తనడిగి అలాంటి నెక్లెస్ చేయించుకోవాలనుకొంది.

అనుకొన్నదే తడవుగా సుబ్బారావు ఆఫీసు నుంచి రాగానే మొదలెట్టింది సొద. "నా పెళ్ళయి ఇన్నేళ్ళయింది. ఒక్కసారైనా పెళ్ళిరోజుకి ఒక్క పట్టుచీరైనా కొనిచ్చారా? 200 రూపాయల చీరలు తప్ప నా ముఖానికి ఒక మంచి చీరైనా కొని తెచ్చారా... ఆ శేఖరాన్ని చూసి నేర్చుకోండి. శశిరేఖకు ఏకంగా ముత్యాల నెక్లెస్ తెచ్చిచ్చాడు పెళ్ళి రోజుకు. ఈనెల డి.ఏ. అరియర్స్ రాగానే నాకు మీరు అలాంటి నెక్లెస్ కొనివ్వాలి'' అంది.

"ఎలాకుదురుతుంది సుందరీ..! పిల్లల ఫీజులు కట్టాలి. మందులకు చేసిన అప్పులు తీర్చాలి. ఇలాంటి గొంతెమ్మ కోరికలు కోరితే ఎలా? మన స్థితిగతులు చూసుకోవాలిగదా! పులిని చూసి నక్క వాత పెట్టుకొన్నట్లు అందరితో వంతు పెట్టుకొంటే ఎట్లా?'' అని ఎంతో నచ్చచెప్పాడు సుబ్బారావు. కాని సుందరి వినలేదు. 'కొనకుంటే నేను ఛస్తా'నని బెదిరింపు మొదలెట్టింది. 'ఛస్తే చావు.. రోజూ ఛస్తానని బెదిరించేవాళ్ళు చావరులే.'' అంటూ విసురుగా వెళ్ళిపోయాడు.

ఉన్నట్టుండి దబ్బున శబ్దమైంది. ఎక్కడా ఈ శబ్దమని ఆ నాలుగు వాటాల్లోని వాళ్ళూ వచ్చారు బయటికి. నూతిలో నుంచి కేకలు, అరుపులు, ఏడుపూ వినబడుతున్నది. "నన్ను రక్షించండి.. నన్ను పైకి తీయండి..'' అంటూ.

అందరూ నూతివైపు పరుగెత్తారు. లోపల సుందరమ్మ వుంది. నూతిలో నీళ్ళు లేవు. బురద బురదగా వున్నందున కాళ్ళు విరగలేదుగానీ, ఆ అదురుకు కాళ్ళు నొప్పి పుట్టాయి. కాళ్ళ నొప్పితో కూలబడిపోయింది సుందరి.

సుందరి బతికే వుండడంతో అందరూ సంతోషించారు. ఇంతలో ఇల్లుగలావిడ వచ్చి "అమ్మాయీ! దూకితే దూకావుగానీ.. లోపల చూడమ్మా! కోతి స్టీలుచెంబు బావిలో వేసింది ఒకసారి. బావిలో దిగేవాడిని అడిగితే పది రూపాయలివ్వమన్నాడు. పదిహేను రూపాయల చెంబుకు పది రూపాయలు దండగ అని పొమ్మన్నాను వాడిని'' అంది.

ఇంతలో పద్మావతి కూడా "నా గిన్నె కూడా బావిలో పడిందిగానీ, కొంచెం ఈ బకెట్‌లో వెయ్యి సుందరీ!'' అంది.

సీతమ్మగారు కూడా వచ్చి "అమ్మాయీ! మా బక్కెట్, గిన్నె బావిలో పడ్డాయమ్మా! కొంచెం అవి కూడా తీసి పైకి పంపమ్మా. చేదుకొంటాను'' అని చేంతాడు కిందికి వేసింది.

సుందరి అత్తామామకు ఏం చేయాలో తోచక చూస్తూ ఉన్నారు. అసలే నివ్వెరపోయారు సుందరి బావిలో దూకిందన్నమాట విని. క్షేమంగా వుందిలే అని సంతోషించారు.

ఇంతలో శేషగిరి, రామబ్రహ్మంగారూ, సుబ్బారావు అందరూ వచ్చారు.

"చస్తానని నీళ్ళులేని బావిలోనా దూకేది? నిచ్చెనెయ్యమంటావా'' అని హేళన చేశాడు.

ఇంతలో రాళ్ళ సందుల్లోంచి పాము వచ్చింది. పై ప్రాణాలు పైనే పోయాయి సుందరికి. భయపడిపోయింది బాగా.

"నన్ను పైకి లాగకుండా తమాషా చూస్తున్నారేంటి అందరూ. పాము కూడా వచ్చింది. అదుగో నన్ను కాటేస్తుంది'' అంటూ ఒకవైపు భయంతో. ఆదుర్దాతో మరోవైపు అవమానంతో ఏడవసాగింది.

"రక్షించండి.. బుద్ధి గడ్డితిని దూకాను.. ఇంకెప్పుడూ ఇలాంటి పనులు చేయను'' అని అరవసాగింది సుందరి.

ఆమెకు బుద్ధిరావాలని అందరూ "ఎలాగు చావడానికే దూకావు కదా! పామంటే భయమెందుకు? ఏం ఫర్వాలేద్దులే. పాముకు కూడా నిన్ను చూస్తే భయంలే'' అంటుంటే సుందరికి నిజంగానే భయమేసింది.

'ఇంక వీళ్ళు తనను పైకి తీయరేమోననీ, తనని లాగే వదిలేసి వెళ్తారేమో'నని ఏడవసాగింది పాపం భయంతో.

"నన్ను క్షమించండి..! ఇంకెప్పుడూ నేను గొంతెమ్మ కోరికలు కోరను. ఎవరితోనూ వంతులు పెట్టుకోను. ఇంక మిమ్మల్నీ, అత్తయ్యనూ బాధపెట్టను. ప్లీజ్.. దయచేసి నన్ను బయటకు లాగండి.''

ఇంక ఏడ్పించింది చాల్లే సుందరిని, అని అందరూ కలసి ఒక పెద్ద బకెట్ దింపారు నూతిలో. దాంట్లో కూడా రాలేనన్న సుందరికి నిచ్చెనేస్తే 'బ్రతుకు జీవుడా' అనుకొంటూ మెల్లగా మెట్లెక్కి పైకి వచ్చింది. ఆరోజునుంచి సుందరి పూర్తిగా మారిపోయి, ఛస్తానని బెదిరించడం మానేసింది.

★



## ప్రీతీ కితాబులు

సినిమాతారలు సీన్స్ పండించడం కోసం హీరో, హీరోయిన్స్‌తో డీప్‌గా నటించినా సహజంగా వారిపై మనసులో ఎంతో కొంత అభిమానం ఉంటుంది. ఆ అభిమానం ముదిరి పాకాన పడి పెళ్ళిపీటలవరకూ చేరుకుంటుంది. కృష్ణ–విజయనిర్మల, నాగార్జున–అమల, శ్రీకాంత్–ఊహ ఇలా ఎన్నో జంటల్ని దృష్టాంతాలుగా చెప్పుకోవచ్చు. నీతో నటించిన తారల్లో ఎవరు సెక్సీగా ఉంటారని ప్రీతీ జింగ్యానీని అడిగితే 'అక్షయ్ కుమార్ అందంగా, ఫిట్‌గా ఉంటాడు, అర్జున్ రాంపాల్ ఇమేజ్ ఉన్న నటుడు' అంటూ చిరునవ్వులు చిందించింది. మనసుకి నచ్చిన హీరోల గురించి హీరోయిన్లు, చూపులతో గుచ్చేసి, కళ్లతో కట్టిపడేసే హీరోయిన్ల గురించి హీరోలు ఇలాంటి కితాబులిచ్చుకోవడం సహజమే! అయితే అది శృతిమించకుండా ఉంటే అందరికీ మంచిది.

–రాజా

